కుటుంబానికి అండగా ఉంటాం

- పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



బాలగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి జూపల్లి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

పెద్దకొత్తపల్లి, సెప్టెంబర్ 28 : బాల గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని పర్యాటకశాఖమంత్రి జూపల్లికృష్ణారావు అన్నారు. శనివారం మండలంలోని వెన్నచర్ల గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మాజీఎంపీపీ ప్రతాప్‌గౌడ్ సోదరుడు బాలగౌడ్ దశదినకర్మలో మంత్రితో పాటు ఎమ్మెల్సీ గోరటివెంకన్న, పీసీసీ సభ్యుడు జగదీశ్వర్‌రావు పాల్గొని పూలమాలవేసి నివాళులర్పించారు. బాలగౌడ్ మృతి బాధాకరమని, అతని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో వివిధగ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.

లోక్‌అదాలత్‌లో 18,168 కేసులు పరిష్కారం

లోక్ అదాలత్ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి రాజేశ్‌బాబు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 28 : నాగర్‌కర్నూల్ జిల్లా 3వ జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 18,168 కేసులు పరిష్కరించి రూ.38లక్షల 47 వేల 389 మొత్తం కక్షిదారులకు చెల్లించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు తెలిపారు. శనివారం జిల్లా వ్యాప్తంగా నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ కోర్టు స్థానాల్లో 10బెంచీలు ఏర్పాటు చేసి మూడో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ జాతీయలోక్ అదాలత్‌లో రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకున్నారన్నారు. అందుకు సహకరించిన ప్రతిఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్‌జడ్జి సబి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్‌జడ్జి మౌనిక, మొదటి అదనపు జూనియర్ సివిల్‌జడ్జి మమతారెడ్డి, రెండో అదనపు జూనియర్ సివిల్‌జడ్జి శ్రీనిధి, న్యాయవాదులు, పోలీసులు, బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారుల సమక్షంలో ఇరుపక్షాలు రాజీ పడ్డ కేసులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కక్షిదారులు, జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు

నిరసన ర్యాలీ

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 28 : తిరుపతిలో లడ్డూ వివాదంపై జిల్లా కేంద్రంలో శనివారం నిరసన చేపట్టారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో సనాతన ధర్మ సంరక్షణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ కన్యకాపరమేశ్వరిదేవి ఆలయం నుంచి హౌసింగ్‌బోర్డులోని గోవింద క్షేత్రం ఆలయం వరకు నిర్వహించారు. ర్యాలీలో పెద్దసంఖ్యలో సనాతన ధర్మ సంరక్షణ సమితి సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు భజనలు చేస్తూ పాల్గొన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ పవిత్రమైన ఆలయంలో లడ్డూలో జంతువుల కొవ్వు కలిపి అపవిత్రం చేశారని, ఈ సంఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

It is here by informed to General public , My Client Smt. Eslavath Lalitha W/o. Eslavath Srinu, aged: 38 years, Occu; House wife, R/o. H.No. 1-98/1, Jakinalapally village, Urkonda Mandal, Nagarkurnool Dist presently living at Kalwakurthy Town is the owner & Possessor of Open Plot No. 55, an admeasuring 180 Sy.Yards in Sy.Nos 92, 93, 94, Situated at Kalwakurthy Town / Municipality Limits of Kalwakurthy Mandal, Nagarkurnool Dist, Telangana State and On 18-09-2024 while She was attending her Loan work at SBI Kalwakurthy Branch She was lost her above Open Plot Original Registered Sale Deed vide Document No. 3078/2022 and even after her through search and efforts it was not traced out. as such if anybody have seen or found the above mentioned document the same may informed or handover to the below address, the informer will get appropriate reward.

J. SHANKARAIAH, B.Com, L.L.B,
Advocate / Notary
Kalwakurthy Town & Mandal
Nagarkurnool Dist. TS
Cell No. 9394825107, 9110311077

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 28 : మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను యువత కాపాడాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. జిల్లా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని సాయిగార్డెన్స్‌లో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరై యువజన ఉత్సవాలను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. స్వామి వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జానపద కళాకారులు రాములు, కళాకారిని పద్మాలయను శాలువాలతో సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన జానపద నృత్యాలను కలెక్టర్ తిలకించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతివ్యక్తిలో ఏదో ఒకకళ దాగి ఉంటుందని, దానిని బయటకు తీయడానికి యువజన ఉత్సవాలు ఉపయోగపడతాయన్నారు. స్వామి వివేకానందుడిని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు కేవలం విద్యనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కళల్లో నైపుణ్యం సాధించాలని కలెక్టర్ కోరారు. మండలస్థాయిలో వివిధ జానపద కళల్లో ప్రతిభ ఉన్న విద్యార్థులను గుర్తించి, జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభసాధించే లా కృషిచేసి జిల్లాకు జాతీయ స్థాయిలో మంచిపేరు ప్రతిష్ఠను తీసుకురావాలని ఆకాంక్షించారు. యువజన ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించిన అధికారులను కలెక్టర్ అభినందించారు. సేంద్రియ పద్ధతుల్లో పెంచే కూరగాయలను నిల్వ ఉంచే పద్ధతులను కలెక్టర్ విద్యార్థులకు వివరించారు. వివిధ జానపద నృత్యాలను అద్భుతంగా ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా యువజనక్రీడల అధికారి సీతారాం నాయక్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పాండు, డీఎఫ్‌వో రాజ శేఖర్‌రావు, జానపద కళాకారులు, పద్మాలయ రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శన ఇస్తున్న యువతులు

యువజనోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

కొండారెడ్డిపల్లిలో కలెక్టర్ పర్యటన ..

వంగూరు, సెప్టెంబర్ 28 : రానున్న వారం రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సీఎం స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో అభివృద్ధి పనులను శనివారం కలెక్టర్ సంతోష్ పరిశీలించారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. దసరాకు సీఎం రేవంత్‌రెడ్డి కొండారెడ్డి పల్లి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ కోసం స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్ల విస్తరణ, లైటింగ్, సోలార్ విద్యుత్ వంటి అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, గ్రామ అభివృద్ధి నోడల్ అధికారి రమేశ్, డీఆర్‌డీఎ పీడీ ఓబులేష్, ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఆర్డీవో శ్రీనివాసులతో పాటు మాజీ జెడ్పీటీసీ కేవీఎన్ రెడ్డి, కృష్ణారెడ్డి, వేమారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పత్తికి మద్దతుధర పెంచాలి

తాడూరు, సెప్టెంబర్ 28 : పత్తికి మద్దతు ధరను ప్రభుత్వం కల్పించాలని బీఎంపీ పార్లమెంట్ ఇంచార్జి విజయ్ డిమాండ్ చేశారు. మండలంలోని సిర్సవాడ, ఐతోల్, ఇంద్రకల్ గ్రామాల్లోని పంట చేళ్లను బీఎంపీ నాయకులు సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమస్యలను తెలుసుకొని వర్షాలకు పత్తితడిసి పాడైపోవడంతో పత్తిరైతులు తీవ్రనష్ట పోయారని, ఇదేఅదునుగా చూసుకొని క్వింటా ధర రూ.7వేలకు గత పత్తిని రూ.4వేలకు కొను గోలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని రూ.12 వేలను పంటకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎంపీ నాయకులు నరేందర్, శేఖర్, ఓం ప్రకాశ్ ఉన్నారు

రేబిస్‌పై అవగాహన పెంచుకోవాలి

మాట్లాడుతున్న జిల్లా ఉప వైద్యాధికారి వెంకటదాసు

- కలెక్టర్ సంతోష్

కల్వకుర్తి రూరల్, సెప్టెంబర్ 28 : చికిత్సలేని రేబిస్‌పై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ సూచించారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని వైద్యశాఖాధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులతో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ సంతోష్ హాజరై మాట్లాడారు. జంతువుల నుంచి మానవులకు సంక్రమించే వ్యాధుల్లో రేబిస్ చాలా ప్రమాదకరమైందని చికిత్స లేనందున వ్యాధి సోకకుండా నివారణ ఒక్కటే మార్గమన్నారు. డీఎం హెచ్‌వో స్వరాజ్యలక్ష్మి గుండెపోటు లక్షణాలు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. అనంతరం విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి రమేశ్, ఆర్డీవో శ్రీను, తాసీల్దార్ ఇబ్రహీం, హెచ్ఎం తదితరులు ఉన్నారు.

కుక్కకాటుకు నిర్లక్ష్యంగా ఉండొద్దు

బిజినేపల్లి, సెప్టెంబర్ 28 : గ్రామీణ ప్రాంతాల్లో కుక్కకాటుకు గురైన వారు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని జిల్లా ఉప వైద్యాధికారి వెంకటదాసు అన్నారు. ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పాలెం, బిజినేపల్లి కళాశాల, పాఠశాలల్లో విద్యార్థులకు వైద్యశాఖ ఆధ్వర్యంలో రెబ్బీస్ వ్యాధి, టీకాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్లు శివకుమార్, మాధురి, మాధవరెడ్డి, నాగలక్ష్మి, రమేశ్‌కుమార్, రాజేశ్వర్, నర్సింహ, యాదగిరి, గోవర్ధన్, అరుణ, సువర్ణ తదితరులు ఉన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలి

అచ్చంపేట డీఎస్పీ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ

- ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్

అచ్చంపేట రూరల్, సెప్టెంబర్ 28 : జిల్లాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు అందరు కృషి చేయాలని ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ అన్నారు. శనివారం పట్టణంలోని డీఎస్పీ, ఎస్సై కార్యాలయాలను ఎస్పీ తనిఖీ చేశారు. కార్యాలయాల్లో క్రైమ్ రికార్డులతో పాటు కేసుల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడుతూ సమస్యలను తెలుసుకున్నారు. అంతకుముందు ఎస్పీకి డీఎస్పీ,సీఐ, ఎస్సై పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

ఏఆర్ పోలీసులకు పోలీస్‌దర్బార్

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 28: నాగర్‌కర్నూల్ జిల్లా ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో శనివారం పోలీస్‌పరేడ్‌గ్రౌండ్‌లో ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ ఆఫీసర్లకు పోలీస్ దర్బార్‌ను ఎస్పీ గైక్వాడ్ వైభవ్‌ర ఘునాథ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసుల వినతులను స్వీకరించారు. పోలీసులకు నాతో జరిగే పనులను ఎలాంటి ఆలస్యం చేయకుండా నెరవేరుస్తానని, ఎలాంటి సమస్యలు ఉన్నా పర్సనల్‌గా వచ్చి చెప్పుకోవచ్చన్నారు. వెల్ఫేర్‌కు సంబంధించి ఎస్పీ తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఆర్ ఎస్పీ భరత్, అదనపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్, డీఎస్పీ శ్రీనివాసులు, డీపీవో అకౌంట్స్ ఆఫీసర్ కృష్ణయ్య, ఆర్ఐ జగన్, ఆర్ఎస్సై గౌస్‌పాషా, కల్యాణ్‌తో పాటు దాదాపు 150 మంది ఏఆర్‌పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తిని అలవర్చుకోవాలి

- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సైదులు

అచ్చంపేటలో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

అచ్చంపేట టౌన్, సెప్టెంబర్ 28 : భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వర్ధం సైదులు అన్నారు. శనివారం అచ్చంపేట చైతన్య డిగ్రీ కళాశాలలో డీవైఎఫ్ఐ అచ్చంపేట డివిజన్ అధ్యక్షుడు మహేశ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రవి భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది నవీన్, శరత్, వెంకటయ్య, లక్ష్మణ్, హరి పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 28 : నాగర్‌కర్నూల్‌లో శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్ మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కుర్మయ్య, అభినవ్ పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, సెప్టెంబర్ 28 : మండలంలోని పెనిమిళ్లలో శనివారం భగత్‌సింగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జెడ్పీ ఉన్నత పాఠశాల వేదికగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. .కార్యక్రమంలో విజయ్, అశోక్‌గౌడ్, అంజి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లిలో.

బిజినేపల్లి, సెప్టెంబర్ 28 : మండలంలోని గంగారం గ్రామంలో ఉన్నత పాఠశాలలో శనివారం గుర్రం జాషువా, భగత్‌సింగ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీధర్, రత్నశేఖర్, అశోక్‌కుమార్, ఇందుమతి ఉన్నారు.

తాడూరులో..

తాడూరు, సెప్టెంబర్ 28 : మండలంలోని ఐతోల్ గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో శనివారం క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో గుర్రం జాషువా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్యాల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్‌రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు, హెచ్ఎం రమేశ్ పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పెనిమిళ్లలో ...

చెరువులో పడి వ్యక్తి దుర్మరణం

తిమ్మాజిపేట,సెప్టెంబర్ 28 : మండల కేంద్రానికి చెందిన వ్యక్తి చెరువులో పడి మృతి చెందాడు. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు వట్టేపు శేఖర్(48) శనివారం స్థానిక రాళ్లచెరువులో పడి మృతి చెందాడు. ఉదయం చేపలవేట కోసం వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. చెరువులో మునిగి అతను వలలో, లేదా ముండ్ల కంపలో చిక్కుకుని మృతి చెందినట్లు తెలిపారు. స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు. తెలంగాణ ఉద్యమకారుడిగా గుర్తింపు పొంది అనేక ఆందోళనలో పాల్గొన్నారు. బీఆర్ఎస్‌లో క్రియాశీలకంగా పనిచేశారు. ఆయన మృతికి బీఆర్ఎస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. మృతుడికి భార్య, కుమారులు ఉన్నారు. కుటుంబస భ్యుల ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు.

జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా రాజేందర్

అచ్చంపేట, సెప్టెంబర్ 28 : జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా అచ్చంపేటకు చెందిన న్యాయవాది కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాజేందర్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా పనిచేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల ముందు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సహకరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ, సీఎం రేవంత్, మంత్రిజూపల్లి కృష్ణారావులకు రాజేందర్ ధన్యవాదములు తెలియజేశారు.

చెంచులకు పత్రాల అందజేత

అమ్రాబాద్, సెప్టెంబర్ 28 : అర్హులైన ప్రతిఒక్క ఆదివాసి చెంచు గిరిజనులకు ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేస్తున్నట్లు ఆర్డీవో మాధవి అన్నారు. శనివారం పదరలో రైతు వేదిక వద్ద ఆదివాసి చెంచు గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్‌సెంటర్‌ను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆదివాసీల కోసం ఈ ప్రత్యేక సెంటర్‌ను ఏర్పాటు చేసిందని శని, ఆదివారం రెండురోజులు మాత్రమే పనిచేస్తుందన్నారు. ఆధార్, కులము, ఆదాయం, జనన తదితర ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ సురేష్‌బాబు, ఎంపీడీవో బాలచందర్, శేఖర్, అశోక్‌కుమార్, ప్రవీణ్ పాల్గొన్నారు.

మోసం చేసిన కాంగ్రెస్

లింగాల, సెప్టెంబర్ 28 : రైతు రుణమాఫీ పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులకు మోసం చేసిందని బీజేపీ మండల అధ్యక్షుడు సలేశ్వరం పేర్కొన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. రుణమాఫీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి ఆంక్షలతో కూడిన రుణమాఫీ చేసిందన్నారు.

డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు

నృత్య ప్రదర్శన ఇస్తున్న విద్యార్థినులు

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 28 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వసైన్స్ డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ సెకండ్, థర్డ్‌ఇయర్ విద్యార్థులు కళాశాలలో ఫస్ట్‌ఇయర్ విద్యార్థులకు స్వాగతంపలికారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాజహాన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీయూ జేఏసీ చైర్మన్ రాము

హార్టికల్చర్ కళాశాలను ఏర్పాటు చేయాలి

కొల్లాపూర్, సెప్టెంబర్ 28 : కొల్లాపూర్ పట్టణంలో వృత్తివిద్యా కోర్సులను ప్రవేశపెట్టాలని, హార్టికల్చర్ కళాశాలను ఏర్పాటు చేయాలని పాలమూరు యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ బత్తినిరాము డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థి సంఘాల సమావేశంలో మాట్లాడారు. కొల్లాపూర్ ప్రాంతం వెనుకబడిందని ఇక్కడ ఉపాధిలక్ష్యంగా వృత్తి విద్యా కళాశాలలను ఏర్పాటు చేస్తే మరింత అభివృద్ధి చెందుతోందని అందుకు పాలకులు కృషి చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసు, నాయకులు శేఖర్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు భరత్‌యాదవ్, విద్యార్థి సంఘాల నేతలు కృష్ణ, సుమన్, గణేశ్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్‌కు సీఎన్ఆర్ విద్యార్థిని

విద్యార్థిని శ్రావణితో ఉపాధ్యాయ బృందం

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 28 : రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు జిల్లా కేంద్రంలో సీఎన్ఆర్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రావణి ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం గద్వాలలో నిర్వహించిన జిల్లాస్థాయి ఎంపికలో ఉమ్మడి మహబూబ్‌నగర్ తరపున రాష్ట్రస్థాయిలో ఆడేందుకు శ్రావణి జిల్లా జట్టుకు ఎంపికైంది. విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంపై పాఠశాల ఫౌండర్ భాస్కర్‌రావు, చంద్రకళ, హెచ్ఎం కవి, కరస్పాం డెంట్ నర్సిం హమూర్తి, యాజమాన్యం సయ్యద్ ఫసియోద్దీన్, వెంకటేశ్వర్‌రావు, పీఈటీలు నరేష్, సత్యనారాయణ, ఆనంద్, గోపిలతోపాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

శనైశ్చరుడికి తిలతైలాభిషేకం

బిజినేపల్లి, సెప్టెంబర్ 28 : మండలంలోని వడ్డెమాన్ గ్రామంలో శనేశ్వరస్వామికి భక్తులు తిలతైలా భిషేకం నిర్వహించారు. నల్లటి వస్త్రాలు ధరించి నువ్వుల నూనె, నువ్వులు, జిల్లేడు పూలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దోషాలను తొలగించాలని వేడుకున్నారు. సమీపంలో ఉన్న నందీశ్వరాలయంలో శివలింగానికి రుద్రాభిషేకాలు, పంచామృతా భిషేకాలు, అర్చనలు చేశారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు విశ్వనాథ శాస్త్రి, శాంతకుమార్, ఆలయ చైర్మన్ గోపాల్‌రావు, ప్రభాకర్, పుల్లయ్య, ఉమామహేశ్వర్, గోపాల్‌రెడ్డి, భక్తులు ఉన్నారు.

గొర్రె కాపరులను ఇబ్బందులకు గురిచేయొద్దు

- డీఎఫ్‌వోకు విన్నవించిన యాదవసంఘం నాయకులు

డీఎఫ్‌వోను కలిసిన యాదవ సంఘం నాయకులు

అచ్చంపేట, సెప్టెంబర్ 28 : గొర్రెకాపరులను ఇబ్బందులకు గురిచేయకుండా సహకరించాలని అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాశన్నయాదవ్ అన్నారు. శనివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో నాయకులు డీఎఫ్‌వో రోహిణిరెడ్డి గోపిడిని కలిసి గొర్రెకాపరుల సమస్యలు వివరించారు. వివిధ ప్రాంతాల నుంచి గొర్రెలను తీసుకొని అడవుల్లోకి వస్తున్న గొర్రెకాపరులను అటవీశాఖ అధికారులు, సిబ్బంది ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. అడవికి నష్టం వాటిల్లకుండా అటవీ సమీపంలోని మైదానప్రాంతంలో గొర్రెలను మేపుకోవడం జరుగుతుందని తెలిపారు. గొర్రె కాపరులు సమావేశం నిర్వహిస్తే సహకరిస్తామని డీఎఫ్‌వో తెలిపినట్లు కాశన్నయాదవ్ తెలిపారు. అనంతరం డీఎఫ్‌వోను శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పదర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామలింగయ్యయాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్ యాదవ్, మల్లయ్యయాదవ్, మహేశ్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, మల్లేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వెల్దండ, సెప్టెంబర్ 28 : మండలంలోని కొట్ర గ్రామంలో సుధాబేగం(45) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో కొట్ర గ్రామసేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్‌రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధితకుటుంబ సభ్యులకు రూ.5వేలు నగదును అందజేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి ఓదార్చారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పెద్దకొత్తపల్లి, సెప్టెంబర్ 28 : మండలంలోని దేదినేనిపల్లిలో ఇటీవల చెరువులోపడి లింగస్వామి మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆ గ్రామ యువకులు మల్లేష్‌నాయుడు, రామకృష్ణ తదితరులు రూ.5,500 ఆర్థికసాయం మృతుడి భార్యకు అందజేశారు. మానవత్వంతో పేద కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆర్థికసాయం చేసినట్లు తెలిపారు.

ఓటరు తుదిజాబితా విడుదల

జాబితాను విడుదల చేస్తున్న ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్

చారకొండ, సెప్టెంబర్ 28 : స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం ఓటరు తుది జాబితాను ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామ పంచాయతీలో ఓటరు జాబితాలతో వార్డుల వారీగా సవరణలు చేసిన అనంతరం ఆయా గ్రామ పంచాయతీల వ